

భాస్కర్ కుటుంబానికి అండగా ఉంటాం


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 3 సంచిక -49 మంగళవారం 21జులై 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు 5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


# ఉద్రిక్తంగా పార్లమెంట్ మార్చ్



## యువతపై లాఠీచార్జీ, టియర్‌గ్యాస్, వాటర్‌కెనాన్స్ ప్రయోగం

- ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్ నిలిపివేత
- లాఠీదెబ్బలు తింటూనే పార్లమెంట్ సమీపంలోకి
- దూసుకెళ్లిన ఆందోళన కారులు ఉలిక్కిపడిన కేంద్రం
- సీజేపీ నేతలతో కేంద్రమంత్రుల చర్చలు
- అమిత్‌షాతో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భేటీ
- వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తరలివచ్చిన విద్యార్థులు
- జాతీయ జెండాలు, అంబేద్కర్, భగత్ సింగ్,
- మహాత్మాగాంధీ చిత్ర పటాలతో యువత
- ఆస్పత్రిలో సోనమ్ వాంగ్ చుక్ దీక్ష కొనసాగింపు
- అబిజీత్ దీప్కే, ఎస్ఎఫ్ఐ నేతలు ఆదర్శ్,

**న్యూఢిల్లీ,జూలై 20(జర్నలిస్ట్ వార్త);**
దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్-యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ మద్దతు దారులు బారికేడ్లను తోసుకొని పార్లమెంట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి మిగతా 2లో.



# విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం

## పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగాలి

- దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూలై 20(జర్నలిస్ట్ వార్త);**
పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. మిగతా 2లో.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా నాయకుల భేటీ

- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- ఢిల్లీలో 'చలో సంసద్' ర్యాలీ... నిరసనకారులపై లాఠీఛార్జ్
- సమస్యను అంతర్గతంగా చర్చిస్తానని నడ్డా హామీ
- డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జూలై 20(జర్నలిస్ట్ వార్త);**
నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల



మిగతా 2లో.

# త్రిపుర డీజీపీ ఆత్మహత్య..

- పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని తన కార్యాలయంలోనే ఘటన
- తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమిక నిర్ధారణ
- ఘటనా స్థలాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి మాణిక్ సాహా



**అగర్తలా,జూలై 20(జర్నలిస్ట్ వార్త);**
త్రిపుర రాష్ట్ర పోలీసు శాఖలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ), 1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అనురాగ్ సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. అగర్తలలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లోనే ఆయన తుపాకితో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. మిగతా 2లో.


# విద్యార్థులపై దాడి అప్రజాస్వామికం

- స్పందించిన రాహుల్ గాంధీ
- పరీక్షల్లో అక్రమాలపై ఢిల్లీలో విద్యార్థుల భారీ నిరసన
- పార్లమెంట్ వైపు వెళుతున్న ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జ్
- రాహుల్ గాంధీ తీవ్ర విమర్శ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరసనకారుల డిమాండ్



# అల్పాదాయవర్గాలకోసం ఎల్ఐజీ గృహ సముదాయాలు

- హౌసింగ్‌బోర్డ్ నేతృత్వంలో నిర్మాణం
- ఇంటిధర రూ.11 లక్షలు, ప్రభుత్వ స
- బ్సిడీ రూ.5 లక్షలు, లబ్దిదారుని వాటా రూ.6 లక్షలు
- దరఖాస్తు రుసుం రూ.100, ఈఎమ్‌డీ రూ.10వేలు కట్టాలి
- నేటి నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తుల స్వీకరణ
- మీసేవ, వాట్సాప్, వెబ్‌సైట్ల ద్వారా రిజిస్ట్రేషన్లు
- ఏ నియోజకవర్గంవారు అక్కడే అప్లికేషన్లు పెట్టుకోవాలి
- తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 18 టవర్లతో 7,680 ఇండ్లు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇండ్ల మంజూరులో రిజర్వేషన్లు
- ఏడాదిలో నిర్మాణాలు పూర్తి
- 'క్యూర్' పరిధిలో ఇండ్ల నిర్మాణాలు ప్రకటించిన మంత్రులు



# పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

- వర్షాభావంలోనూ పంటరకు ధోకా లేదు
- పామాయిల్ ధరల పెంపునకు కృషి చేస్తున్నాం
- అంజనాపురంలో గోడ్రెజ్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- మంత్రి తుమ్మలతో కలసి ప్రారంభించిన భట్టి



**ఖమ్మం,జూలై 20(జర్నలిస్ట్ వార్త);**
పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. మిగతా 2లో.

# తెలంగాణలో కొత్త మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వలేదు

- రాజ్యసభలో ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాతపూర్వక సమాధానం
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-1కు రూ.1,204 కోట్లు ఇచ్చామని వెల్లడి
- ఏపీలో ఎలాంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని స్పష్టీకరణ

**న్యూఢిల్లీజూలై 20(జర్నలిస్ట్ వార్త);**
తెలంగాణలో కొత్తగా ఎటువంటి మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేయలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సోమవారం రాజ్యసభలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ విషయాన్ని వెల్లడించారు. బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వక సమాధానం ఇచ్చారు. మిగతా 2లో.



# సంక్షోభంలో సేద్యం

- కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలు -కన్నెపల్లి మోటార్లను ఆన్ చేయని సీఎం రేవంత్‌రెడ్డి
- రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా సిద్ధం : కేటీఆర్
- బీఆర్ఎస్‌లో చేరిన (బాన్సువాడ ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్



# విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం

**మొదటిపేజీ తరువాయి**

స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

# ఉద్రిక్తంగా పార్లమెంట్ మార్చ్

**మొదటిపేజీ తరువాయి**

ఆందోళనకారులను చెదరగొట్టారు. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు పెద్దఎత్తున మోహరించాయి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్డు మార్గంలో ఈ ఘటన జరిగింది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో ఆందోళనకారుల్ని పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ.. పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారుల్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీసు స్టేషన్ వద్ద బారికేడ్లు పెట్టి నిరసనకారుల్ని ముందుకు కదలకుండా చేశారు. అయినా తోసుకుని రావడంతో భద్రతా బలగాలు లాఠీఛార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడ్డారు. సైట్ వద్దే వారికి ప్రథమ చికిత్స అందించారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను బ్లాక్ చేశారు. ఐటీవో, సెంట్రల్ ఢిల్లీ రూట్లో ఇది కీలకమైన ప్రదేశం. పార్లమెంట్, జంతర్ మంతర్ ఈ మార్గంలోనే ఉన్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై లాఠీఛార్జ్ జరిగినట్లు తెలుస్తోంది. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. పోలీసులకు, సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. సుమారు 15 మంది ఆందోళనకారు లను అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే నిరసనకారులను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, సీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా దళాలు లాఠీఛార్జ్ చేశాయి. పలువురిని అరెస్టు చేశారు. మరోవైపు, ఇప్పటికే పార్లమెంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మూసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను కూడా మూసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎక్కడికక్కడ విద్యార్థులను అడ్డుకొనేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ.. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకొని పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పలువురు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం.

# అల్పాదాయవర్గాలకోసం ఎల్ఐజీ గృహ సముదాయాలు

**హైదరాబాద్‌జూలై 20(జర్నలిస్ట్ వార్త):**

హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు లోపలి ప్రాంతంలోని 'క్యూర్' పరిధిలో తెలంగాణ హౌసింగ్ బోర్డ్ నేతృత్వంలో అల్పాదాయ వర్గాల కోసం ఎల్ఐజీ గృహ సముదాయాలు నిర్మాణం చేస్తున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి 480 చొప్పున మొత్తం 7,680 ఇందిరమ్మ ఇండ్లను బహుళ అంతస్తుల్లో (టవర్లు) నిర్మించి ఇస్తారు. వీటిలో ఆసక్తి వ్యక్తీకరణను చూసాక, త్వరలో మరో 8 నియోజకవర్గాల్లో కూడా ఈ పథకం అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులతో కలిసి క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమ ప్రకటన చేసి బ్రోచర్, మీసేవ, వాట్సాప్ దరఖాస్తులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అల్పాదాయవర్గాల వారికి ఎక్కడి వారికి అక్కడే గృహ వసతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో లబ్దిదారులకు ఇంటి స్థలం ఉచితంగా ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణ వ్యయం మొత్తం రూ.11 లక్షలు కాగా, దానిలో రూ.5లక్షలు ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందనీ, మిగిలిన రూ.6 లక్షల్ని నాలుగు వాయిదాల్లో లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరును ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సహేతుకంగా వివరించిన నల్గొండ జిల్లా నకిరేకల్ గ్రామానికి చెందని కొండా నాగరాజుకు మంత్రులు రూ.లక్ష నగదు బహుమతిని అందజేసి, సత్కరించారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్, శాసనసభ్యులు దానం నాగేందర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్ , ప్రకాష్ గౌడ్, శ్రీగణేష్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహినుద్దీన్, జుల్ఫీకర్ అలీ, జాఫర్ హుస్సేన్, ముబీన్, హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ గౌతమ్, కలెక్టర్ ప్రియాంక ఆల తదితరులు పాల్గొన్నారు.

**ఎల్ఐజీ వివరాలిలా**

జులై 21 నుంచి ఆగస్టు 10 వరకు మీసేవా కేంద్రాలు, వాట్సాప్ (ఫోన్ నెంబర్ 8096958096), వెబ్‌సైట్ ఎవవవంవష్ఖ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.అఅ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుం రూ.100, ఈఎమ్‌డీ/టోకెన్ అడ్వాన్స్‌గా రూ.10వేలు చెల్లించాలి. ఇల్లు కేటాయింపబడితే లబ్దిదారుడు చెల్లించాల్సిన రూ.6 లక్షల్లో ఈఎమ్‌డీ రూ.10వేలు మినహాయిస్తారు. మిగిలిన రూ.5,90,000 నాలుగు వాయిదాల్లో చెల్లించాలి. ఇల్లు కేటాయించబడకపోతే రూ.10వేలు తిరిగి లబ్దిదారులకు వాపస్ ఇస్తారు.దరఖాస్తు సమయంలోనే ఇన్‌కం, కులం, రెసిడెన్స్ వంటి సర్టిఫికెట్లు సమర్పించక్కర్లేదు. ఇల్లు కేటాయింపు జరిగితే అప్పుడు ఇవ్వాల్సి ఉంటుంది.పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఇండ్ల నిర్మాణాలు చేపడతారు.ఫ్లాట్ విస్తీర్ణం 528 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ స్థలాన్ని మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తారు.

పదేండ్ల నుంచి అదే ప్రాంతంలో నివసిస్తున్నట్టు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి. ఇంటి కేటాయింపు జరిగాక పదేండ్ల వరకు అమ్ముకొనే హక్కు ఉండదు. ఇతర ఆర్థిక అవసరాల కోసం ఇంటి కాగితాలు బ్యాంకుల్లో, ఇతర ఆర్థిక సంస్థల్లో తనఖా పెటుకోవచ్చు.

ఇండ్ల మంజూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ ఉంటుంది.లబ్దిదారుని కుటుంబ వార్షిక ఆదాయం రూ. 6 లక్షల లోపు ఉండాలి. దరఖాస్తుదారుని పేరిట క్యూర్ పరిధిలో స్థలం గానీ, స్వంత ఇల్లుకానీ ఉండకూడదు. ఒక కుటుంబం నుంచి ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారు.ఎక్కువ దరఖాస్తులు వస్తే బహిరంగ లాటరీ ద్వారా ఇళ్లు మంజూరు చేస్తారు.ఎల్ఐజీలో ప్రతిపాదించిన 525 చదరపు అడుగుల ఫ్లాట్ లో ఒక బెడ్ రూమ్, హాల్, కిచెన్, వాష్ ఏరియా, బాత్‌రూం ఉంటాయి. తూర్పు, పడమర ముఖాల్లో ఇండ్ల నిర్మాణం ఉంటుంది.

**ఇండ్ల నిర్మాణాలు చేపట్టే నియోజకవర్గాలు**

**అసెంబ్లీ నియోజకవర్గం ఇండ్ల నిర్మాణ ప్రాంతం**

1.రాజేంద్రనగర్ మైలార్‌దేవ్‌పల్లి
2.మహేశ్వరం జల్‌పల్లి
3.శేరిలింగంపల్లి రాయదుర్గం
4.ఇబ్రహీంపట్నం తట్టిఅన్నారం, బండ్లగూడ
5.మల్కాజిగిరి కౌకూర్
6.నాంపల్లి రెడ్‌హిల్స్, నీలోఫర్ ఆస్పత్రి సమీప పోలీస్ క్వార్టర్స్
7.ఖైరతాబాద్ హకీంపేట్ దర్గ, జూబ్లీహిల్స్, ఎమ్మెల్యేకాలనీ
8.కార్వాన్ కుల్సుంపురా పోలీస్ క్వార్టర్స్
9.బహదూర్‌పురా నందిముసలిగూడ
10.అంబర్‌పేట్ సిటీపోలీస్ లైన్స్
11.కూకట్‌పల్లి కేపీహెచ్‌బీకాలనీ
12.మేడ్చల్ పోచారం ఎల్ఐజీకాలనీ
13.కుత్బుల్లాపూర్ జులరామారం
14.సనత్‌నగర్ పాటిగడ్డ
సికింద్రాబాద్ కంటోన్మెంట్ మారేడ్‌పల్లిమహేంద్రహిల్స్
మలక్‌పేట్ గడ్డిఅన్నారం ఆర్అండ్ బీ క్వార్టర్స్

# సంక్షోభంలో సేద్యం

**హైదరాబాద్ జూలై 20(జర్నలిస్ట్ వార్త):**

కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలవుతుంటే కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీలో ఉంటే ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలో పడుకుందని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాన్సువాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఒక 'చిచోరా'అని విమర్శించారు. ఆయనకు రైతులకు నీళ్లివ్వడం తెలియదనీ, ఢిల్లీకి మూటలు పంపడమే తెలుసని అన్నారు. ఎల్‌నినో వస్తుందని శాస్త్రవేత్తలు ఆర్నెల్ల ముందే హెచ్చరించినా ప్రభుత్వం స్పందించలేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు సమావేశాలు పెడితే ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరత, విద్యుత్ సమస్యలు, ధాన్యం కొనుగోలు ఇబ్బందులు, సాగునీటి కొరత వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా తాము సిద్ధమని ప్రకటించారు. 70 వేల ఉద్యోగాల భర్తీపై తన సవాల్‌ను స్వీకరించే దమ్ము రేవంత్‌రెడ్డికి ఉందా?అని ప్రశ్నించారు. 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు రుజువు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండాను ఎగరేసి పోచారం శ్రీనివాస్ రెడ్డిని విశ్వసించి గెలిపించారనీ, ఆయన ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. గాచారం బాగాలేకనే పోచారం వేరే దానికి పోయిండన్నారు. రానున్న ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడించడమే బీఆర్ఎస్ కార్యకర్తల లక్ష్యంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా రైతులకు నీళ్లు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపించారు. "ఇక్కడ నీళ్లు లేవంటారు. కానీ అదే నీళ్లు కిందకు వెళ్లి ఆంధ్రప్రదేశ్‌లో మోటార్లు




నడుస్తున్నాయి. వరంగల్‌లో దేవాదుల, ఖమ్మంలో సీతారామ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. అక్కడ నీళ్లు ఉంటే ఇక్కడ ఎందుకు లేవు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రాణాలైనా ఇస్తామనీ, రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా సిద్ధమనీ, పంటలను ఎండబెట్టే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. మోరిల్ శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హనుమంత్ షిండే, జీవన్ రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా నాయకుల భేటీ

**మొదటిపేజీ తరువాయి**

పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ 'పార్లమెంట్ ముట్టడి'కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు.సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

# విద్యార్థులపై దాడి అప్రజాస్వామికం

**న్యూఢిల్లీ,జూలై 20(జర్నలిస్ట్ వార్త):**

పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ ముట్టడికి యత్నించిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అప్రజాస్వామికమని, భారతీయ సంప్రదాయానికి విరుద్ధమని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తరుణంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు ఢిల్లీ వేదికగా నిరసన చేపట్టారు. నీట్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు, ఇతర అక్రమాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో చోటుచేసుకున్న తోపులాటతో ఉద్రిక్తత నెలకొనగా, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించారు.ఈ ఘటనపై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. "ఢిల్లీ వీధుల్లో నిరసన తెలుపుతున్న వారు నేరస్థులు కాదు, తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు. వారిపై బలప్రయోగం చేయడం తగదు" అని ఆయన హితవు పలికారు. దేశంలో 152 పేపర్ లీకేజీల వల్ల సుమారు 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నా, ప్రభుత్వం మాత్రం బాధ్యులను కాపాడటానికే ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

# త్రిపుర డీజీపీ ఆత్మహత్య..

**మొదటిపేజీ తరువాయి**

డీజీపీ అనురాగ్ తన కార్యాలయంలోని బాత్రూంలో తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. హుటాహుటీన ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, ఈ అఘాయిత్యానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.ఈ ఘటనపై త్రిపుర ప్రభుత్వం కానీ, పోలీసు ఉన్నతాధికారులు కానీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి మాణిక్ సాహా వెంటనే పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# తెలంగాణలో కొత్త మెట్రో రైలు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వలేదు

**మొదటిపేజీ తరువాయి**

దేశవ్యాప్తంగా 26 నగరాల్లో 1,159 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అమలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం రూ.1,204 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎటువంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని, అందువల్ల కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందించలేదని కూడా స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్-2 విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్స్, పాతబస్తీ మరియు శివారు ప్రాంతాలను కలుపుతూ పలు కారిడార్లలో విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను (డీపీఆర్) కూడా ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. ప్రాజెక్టు వ్యయాన్ని చెరిసగం పంచుకోవడానికి లేదా అవసరమైతే పూర్తి వ్యయాన్ని భరించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు మెట్రో విస్తరణ అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రులతో పలుమార్లు చర్చలు జరిపారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తాజాగా చేసిన ప్రకటనతో కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన తుది అనుమతులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని స్పష్టమవుతోంది.

# పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

**మొదటిపేజీ తరువాయి**



ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నో రకాల పంటలు సాగు చేశానని ఏ పంటకు రాని దిగుబడి ఆయిల్ పామ్‌కు వచ్చిందని మంత్రి తుమ్మల స్వయంగా తనతో చెప్పారని అన్నారు. చివరకు ప్రకృతి విపత్తులను కూడా ఈ పంట తట్టుకొని నిలబడుతుందని చెప్పుకొచ్చారు. పామాయిల్ సాగు చేసిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు. దేశంలో 25 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ అవసరం ఉందని తెలిపారు. దేశంలో కేవలం 12 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ మాత్రమే ఉత్పత్తి అవుతుందని చెప్పుకొచ్చారు. 1992లో ప్రారంభించిన పామాయిల్ సాగు ఇప్పటికి దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపే స్థాయికి వచ్చిందని భట్టి విక్రమార్క వివరించారు. గతంలో పామాయిల్ టన్ను గెల ధర రూ.12000లు ఉంటే.. నేడు టన్ను ధర రూ.23 వేలకు పెరిగిందని వెల్లడించారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం.. ఖమ్మం జిల్లా అన్నదాతలకు ఓ వరమని ఉద్ఘాటించారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కాబోతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక రకాల పరిశ్రమలు ఇక్కడికి రాబోతున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలన్నదే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణ భారతదేశ నేతలందరూ ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకం తగ్గించాలని కోరుతున్నామని మంత్రి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు మంత్రి తుమ్మల. తన యాభై సంవత్సరాల వ్యవసాయ అనుభవంలో ఎన్నో పంటలు పండించామని, ఏ పంటకు రాని ఆదాయం దీనికి వస్తుందన్నారు. ఆయిల్ పామ్‌ను ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన నాటి నుంచి తాను కూడా సాగు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, ఎల్‌నినో ప్రపంచాన్ని కబళించే పరిస్థితి ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దాని కారణంగా రుతుపవనాలు సరిగా రాలేదని, మానవజాతి చేసిన విధ్వంసం తిరిగి మన పాలిటే మహమ్మారిగా మారిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగుతో భూములను చల్లబరచాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# హంతకులకు కఠిన శిక్ష తప్పదు..

## బాధిత కుటుంబానికి కొండంత అండ.

**మృతుడు భాస్కర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు -సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎక్స్‌గ్రేషియా ఇప్పిస్తాం**

**ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి నివాళి అర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.**






**వర్ధన్నపేట/జులై 20(జర్నలిస్ట్ వార్త);** నేరస్థులు ఎంతటి వారైనా వదిలేది లేదు. హత్యకు గురైన కుటుంబానికి న్యాయం జరిగే వరకు నా పోరాటం ఆగదు అని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హెచ్చరించారు. వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీనపల్లి భాస్కర్ ఇటీవల దారుణంగా హత్యకు గురికావడం నియోజకవర్గంలో తీవ్ర కలకలం రేపింది. ఈ క్రమంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.!ఒకప్పుడు విశ్రాంత ఐపీఎస్ అధికారిగా వేలాది కేసులను ఛేదించిన ఎమ్మెల్యే నాగరాజు, ఈ కేసు విషయంలోనూ తన శైలిని ప్రదర్శించారు. ఘటనకు గల తీవ్రమైన కారణాలను, పోలీసుల దర్యాప్తు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిందితులను త్వరితగతిన అరెస్ట్




చేసి చట్టం ముందు నిలబెట్టాలని, దోషులకు జీవితాంతం గుర్తుండిపోయేలా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న భాస్కర్ తల్లిని, ఇతర కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ఎమ్మెల్యే కొండంత అండగా నిలిచారు.మృతుడు భాస్కర్ కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం కల్పిస్తామని స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇల్లు ,పింఛన్:** కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, వయోవృద్ధురాలైన భాస్కర్ తల్లికి వెంటనే వృద్ధాప్య పింఛన్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి ప్రత్యేకంగా ఈ విషయాన్ని తీసుకెళ్లి, ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబానికి భారీ ఎక్స్-గ్రేషియా అందేలా శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, మండల అధ్యక్షుడు పోశాల వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్లు నరకుడు వెంకటయ్య, కమ్మగోని ప్రభాకర్ గౌడ్, స్థానిక సర్పంచ్ సీనపల్లి రాజు, ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్, కందికట్ల విజయ్, మాసాని గోపాల్, ముత్యాల మల్లేష్, గోలి సుధాకర్లతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరెంట్ కష్టాలపై పోరాటం తీవ్రతరం చేస్తాం

**వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వాలి: బీఆర్ఎస్ఎల్కతుర్తిలో రాస్తారోకో.. ప్రభుత్వానికి హెచ్చరిక**





**ఎల్కతుర్తి,/జూలై 20( జర్నలిస్ట్ వార్త):** విద్యుత్ కోతలు, యూరియా కొరతకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టి సిద్ధిపేటకరీంనగర్‌వరంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు విద్యుత్ కోతలు, యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కన్నేపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసే బదులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వెంటనే కన్నేపల్లి పంపులను ప్రారంభించి మిడ్‌మానేరు, ఎల్ఎండీ ప్రాజెక్టులను నింపాలని, వ్యవసాయానికి నిరంతర 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూరియా పంపిణీలో రైతులను ఇబ్బందులకు గురిచేసే విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. నిరసనలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మునిగడప శేషగిరి, కడారి రాజు, గోడిశాల వినయ్‌కుమార్ గౌడ్, గుండేటి సతీష్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, చెవుల తిరుపతి, సాతురి శంకర్, జూపాక జడ్సన్, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాస్కర్ కుటుంబానికి అండగా ఉంటాం

**దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**హసన్‌పర్తి, /జూలై 20 (జర్నలిస్ట్ వార్త):** ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినపల్లి భాస్కర్ హత్య కేసులో బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు. హత్యకు కారణమైన వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సోమవారం ఉప్పరపల్లి గ్రామంలో ఇటీవల హత్యకు గురైన సినపల్లి భాస్కర్ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హత్యకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపించి నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయ సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తామని, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రీ భానుప్రసాద్, సీనియర్ నాయకులు మన్నె బాబురావు, బిర్రు మహేందర్, విజయ్, దామెర ప్రశాంత్, యాదగిరి, వర్ధన్నపేట కౌన్సిలర్లు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర నాయకులతో టీడీపీ మండల నేతల భేటీ

**పార్టీ బలోపేతంపై వినతులు.. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం**



**వైరా,/ జూలై 20 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయాలని తల్లాడ మండల టీడీపీ నాయకులు రాష్ట్ర నాయకులను కోరారు. సోమవారం వైరా పట్టణంలోని టీడీపీకార్యాలయంలో జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, ఐటీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు హరికృష్ణతో తల్లాడ మండల టీడీపీ అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు నేతృత్వంలోని నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా త్వరలో తల్లాడ మండలంలో నిర్వహించనున్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర నాయకులను ఆహ్వానించారు. అలాగే నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌చార్జిలను నియమించాలని, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను పోటీలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్లమెంటరీ ఇన్‌చార్జి వాసిరెడ్డి రామనాథం, మల్లాది హనుమంతరావు, దుగ్గిని వెంకటేశ్వర్లు, కొమ్మినేని సత్యనారాయణ, ధూపాటి భద్రరాజు, నారపోగు ప్రసాద్‌బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వరుణుడి కరుణతో హర్షం

**ప్రత్యేక ప్రార్థనలు ఫలించాయంటున్న ముస్లిం సోదరులు**

**తల్లాడ,/ జూలై 20 (జర్నలిస్ట్ వార్త):** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రైతులు ఆందోళన చెందుతున్న వేళ, వర్షాలు కురవాలని స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు సోమవారం కురిసిన వర్షాలతో హర్షం వ్యక్తం చేశారు. వర్షాల కోసం ఇటీవల ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, మరుసటి రోజు నుంచే మండలవ్యాప్తంగా వర్షాలు కురవడం ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఇదే సందర్భంగా పీర్ల సావిడి వద్ద ముజావర్ షేక్ ఈసూబ్ 51 కొబ్బరికాయలు కొట్టి వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎట్టకేలకు వరుణుడు కరుణించడంతో రైతుల్లోనూ ఆనందం నెలకొంది. వర్షాలతో ఖరీఫ్ సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. మండలంలో మంచి వర్షాలు కురవాలని పలువురు ఆకాంక్షించారు.



# మహాత్మా గాంధీ ఫెలోషిప్ సభ్యులకు సన్మానం

**సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపు**



**హసన్‌పర్తి,/ జూలై 20 (జర్నలిస్ట్ వార్త):** సమాజ సేవే లక్ష్యంగా పనిచేసే వాకర్స్ మరింత మంది సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని 303 ఇంటర్నేషనల్ వాకర్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ పుల్లూరు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం కిట్స్ కళాశాల మైదానంలో కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ ఫెలోషిప్ సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ ఫెలోషిప్ సభ్యులైన కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొక్క కుమార్, 303 ఇంటర్నేషనల్ వాకర్స్ డిప్యూటీ గవర్నర్ నాగముల సుధీర్, జిల్లా బాధ్యుడు ఆర్మీ మల్లేష్‌లను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం పుల్లూరు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు మహాత్మా గాంధీ ఫెలోషిప్ ద్వారా సమీకరించిన నిధులను బాధితుల సహాయానికి వినియోగిస్తున్నామని తెలిపారు. కిట్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సామాజిక సేవలో చురుగ్గా పాల్గొంటూ సంస్థకు మంచి గుర్తింపు తీసుకొస్తున్నారని ప్రశంసించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బొక్క కుమార్ మాట్లాడుతూ, మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, వేసవిలో మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, మాజీ అధ్యక్షుడు పుల్ల దుర్గారావు, కార్యదర్శి చకిలం చంద్రశేఖర్, కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు, వాకర్స్ మిత్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లుకు మంత్రి పొంగులేటి అభినందనలు

**ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్ష**

**తల్లాడ,/ జూలై 20 (జర్నలిస్ట్ వార్త):** టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులైన నారపోగు వెంకటేశ్వర్లును రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. సోమవారం రాష్ట్రసచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు పార్టీ వ్యవహారాలు, ప్రజా సమస్యలపై కొద్దిసేపు చర్చించారు. తనకు అభినందనలు తెలిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు



## హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మొక్కలు నాటడమే కాదు..

### సంరక్షణ కూడా ముఖ్యం: ఎర్రోళ్ల చైతన్యకుమార్



**ఎల్కతుర్తి,/జూలై 20( జర్నలిస్ట్ వార్త):** పర్యావరణ పరిరక్షణకు హరితహారం వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని గ్రామ నాయకుడు ఎర్రోళ్ల చైతన్యకుమార్ అన్నారు. ఎల్కతుర్తి మండలంలోని కొత్తులనడుమ గ్రామంలో సోమవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో గ్రామ ప్రజలకు మొక్కలు పంపిణీ చేసి, గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్ల లింగయ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. హరితహారాన్ని ఉద్యమంలా విజయవంతం చేయాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగ్ర శ్రీను, వార్డు సభ్యులు ఎర్రోళ్ల చైతన్యకుమార్, మాట్ల కార్తీక్, ఎర్రోళ్ల హైమావతి, మాచర్ల పుష్ప, గ్రామ కార్యదర్శి హిమవంతు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, కారోబార్ సునీల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్‌కు ఏఐటీయూసీ వినతి




**హసన్ పర్తి/జూలై 20 (జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.గత ఆరు నెలలుగా బిల్లులు సక్రమంగా చెల్లించడం లేదని, మూడు నెలలకు ఒకసారి మాత్రమే బియ్యం దిగుమతి, ఎగుమతి పనులు ఉండటంతో మిగిలిన రోజుల్లో ఉపాధి లేక కుటుంబ పోషణ భారంగా మారిందని హమాలీలు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలను వెంటనే విడుదల చేయాలని, బియ్యం పంపిణీని గతంలో మాదిరిగా ప్రతి నెలా నిర్వహించి హమాలీలకు నిరంతర ఉపాధి కల్పించాలని కోరారు. అలాగే తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజుగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునీశ్వర్, జిల్లా అధ్యక్షుడు కుక్కల మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్‌తో పాటు పలువురు నాయకులు, సుమారు 60 మంది హమాలీ కార్మికులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

### లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన సర్పంచ్ పుల్లూరి శ్రీధర్‌రావు



**ఎల్కతుర్తి,/జులై 20( జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పథకాన్ని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పుల్లూరి శ్రీధర్‌రావు పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చదిరం రమేష్‌కు రూ.37,500, చదిరం రాజుకు రూ.47,500 విలువైన చెక్కులను అందజేశారు.అనంతరం సర్పంచ్ శ్రీధర్‌రావు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఊరటనిస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు అవసరమైన సమయంలో సీఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకుని ప్రభుత్వ సహాయాన్ని పొందాలని సూచించారు.

## కోమాండ్ల మల్లారెడ్డి చిత్రపటానికి ఈగ మల్లేశం నివాళి





**వర్ధన్నపేట/ జులై 20(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డిని కేంద్ర ఖాదీ బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం సోమవారం పరామర్శించారు. ఇటీవల ఎలేందర్ రెడ్డి కుటుంబంలో చోటుచేసుకున్న విషాదం నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లిన ఆయన, దివంగత కోమాండ్ల మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిలివేరు కుమారస్వామి, కోమాండ్ల వెంకట్‌రెడ్డి, కరిమిళ్ళ వెంకటేశ్వర్‌రావు, కోమాండ్ల సాయిరెడ్డి, పెద్దూరి రాజ్‌కుమార్, కుడికందుల సంపత్, బక్కతట్ల రాజు, పూజరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తలకు అండగా ప్రమాద బీమా

### బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చెక్కుల పంపిణీ






**ఖమ్మం,/ జూలై 20 (జర్నలిస్ట్ వార్త):** పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టీడీపీ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, ఐటీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు హరికృష్ణతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా బక్కని నరసింహులు మాట్లాడుతూ, సభ్యత్వ కార్యక్రమం ద్వారా ప్రమాద బీమా పథకాన్ని పార్టీ విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. తెలంగాణలో ఇప్పటివరకు 515 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రమాద బీమా సాయం అందించామని తెలిపారు. మృతి చెందిన కార్యకర్తల పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్యా సహాయం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రమాద బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు.అనంతరం వైరా నియోజకవర్గంలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన తుప్పతి సత్యనారాయణ, వైరా పట్టణానికి చెందిన చావా రాధాకృష్ణ, మధిర నియోజకవర్గంలోని మడుపల్లి గ్రామానికి చెందిన గుడిపూడి వీరభద్రం కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కులను అందజేసి పరామర్శించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, వడ్డేం విజయ్, వనమా వాసు, గుత్తా సీతయ్య, మల్లెంపాటి అప్పారావు, వాసిరెడ్డి భాస్కరరావు, కాపా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనమే భావితరాలకు భరోసా

### ప్రతి కుటుంబం మొక్కను నాటి సంరక్షించాలి: సర్పంచ్ బిల్లా యాదగిరి





**వేలేరు,/జూలై 20( జర్నలిస్ట్ వార్త):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా సోమవారం వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలో వివిధ రకాల మొక్కలను పెంచుతున్నామని, గ్రామ ప్రజలు వాటిని తీసుకెళ్లి తప్పనిసరిగా నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పెరుగుదలకు బాధ్యత వహించినప్పుడే హరితహారం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ, టీఏ ప్రతీప్, సతీష్, వార్డు సభ్యులు కృపాసాగర్, సునీల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణలో అప్రమత్తత అవసరం

### రెవెన్యూ, అటవీ భూములపై అనుమతులేని నిర్మాణాల నివారణకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కీలకం

### ధర్మసాగర్ మండలంలో సమగ్ర సర్వేకు స్థానికుల విజ్ఞప్తి



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, జూలై 20 (జర్నలిస్ట్ వార్త):** గ్రామాల్లో ప్రభుత్వ భూముల విలువ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటి పరిరక్షణ కీలక అంశంగా మారుతోంది. రెవెన్యూ, అటవీ శాఖలకు చెందిన భూములు భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య కేంద్రాలు, రహదారులు, తాగునీటి పథకాలు, ఇతర ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన ప్రజా ఆస్తులు కావడంతో వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంతో పాటు సమాజంపైనా ఉంది.

ధర్మసాగర్ మండలంలోని కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూములపై వివిధ రకాల నిర్మాణాలు జరుగుతున్నాయనే సందేహాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సోమదేవరపల్లి, దేవునూరు గ్రామాల్లో ప్రభుత్వ భూముల హద్దులు, వినియోగంపై పూర్తి స్పష్టత తీసుకురావాలని వారు కోరుతున్నారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులు రికార్డుల ఆధారంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడిస్తే అనవసర వివాదాలకు తెరపడే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**చట్టం ఏమి చెబుతోంది?**

ప్రభుత్వ భూమి లేదా అటవీ భూమిలో ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్నా సంబంధిత శాఖల అనుమతులు, చట్టబద్ధ ప్రక్రియ తప్పనిసరి. భూమి స్వరూపం, యాజమాన్యం, వినియోగం వంటి అంశాలను రెవెన్యూ రికార్డులు, అటవీ రికార్డుల ఆధారంగా మాత్రమే అధికారులు నిర్ణయిస్తారు. చట్టవిరుద్ధంగా నిర్మాణాలు జరిగాయని తేలితే సంబంధిత చట్టాల ప్రకారం అధికారులు చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉంటారు.

**పూజా స్థలాల విషయంలోనూ నిబంధనలే ప్రామాణికం**

దేవాలయాలు, పూజా స్థలాలు లేదా ఇతర మతపరమైన నిర్మాణాలు ఏర్పాటు చేసే విషయంలో కూడా సంబంధిత ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు వర్తిస్తాయి. ఏ స్థలం ప్రభుత్వ భూమా, ప్రైవేటు భూమా, అటవీ భూమా అనే విషయాన్ని సంబంధిత శాఖలే అధికారికంగా నిర్ధారిస్తాయి. కాబట్టి ఇటువంటి అంశాల్లో చట్టబద్ధ ప్రక్రియను పాటించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

**సర్వేతోనే స్పష్టత**

గ్రామాల్లో ప్రభుత్వ, అటవీ భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, హద్దులను స్పష్టంగా గుర్తిస్తే భవిష్యత్తులో వివాదాలు తగ్గే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయడం, డిజిటల్ భూ రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచడం, కాలానుగుణంగా తనిఖీలు నిర్వహించడం ద్వారా ప్రజా ఆస్తుల పరిరక్షణ మరింత బలోపేతం అవుతుందని చెబుతున్నారు.

**అధికారుల బాధ్యత.. ప్రజల సహకారం**

ప్రభుత్వ భూములను కాపాడటం రెవెన్యూ, అటవీ శాఖల బాధ్యత కాగా, వాటిని పరిరక్షించడంలో ప్రజల భాగస్వామ్యమూ అంతే అవసరం. ప్రభుత్వ భూములపై ఏవైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయడం, అధికారులు చట్టబద్ధంగా విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించడం ద్వారా ప్రజా ఆస్తులను పరిరక్షించవచ్చని స్థానికులు సూచిస్తున్నారు

# బాధిత కుటుంబాని కొడుకై నిలిచిన నేత

## ఆ రోజంతా ఆ ఆవరణలో ఒకటే నిశ్శబ్దం.. గాలిలో ఏదో గుండె బరువెక్కించే విషాదం

**వర్ధన్నపేట/జూలై 20(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలోకి అడుగుపెట్టగానే ఏ ఇంట చూసినా మూగరోదనలే. కొడుకు దూరమై, చేతికర్రలాంటి ఆధారాన్ని కోల్పోయిన ఆ తల్లి కన్నీళ్లు చూస్తే ఎంతటి రాతి గుండెలైనా కరిగిపోవాల్సిందే. ఇటీవల దారుణంగా హత్యకు గురైన సీనపల్లి భాస్కర్ ఇల్లు ఒక శోకసంద్రంలా మారిపోయింది. సంపాదించే వ్యక్తి దూరమై, అన్యాయంగా ప్రాణాలు పోయాయన్న వేదనతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. అదే సమయంలో బాధిత నివాసంలోకి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అడుగుపెట్టారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నేతలు కదలివచ్చారు. మొదట నిశ్శబ్దంగా వెళ్లి భాస్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తర్వాత పక్కనే కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న భాస్కర్ తల్లి, ఇతర కుటుంబ సభ్యుల దగ్గర కూర్చున్నారు. ఒక ప్రజాప్రతినిధిలా కాకుండా అనుబంధం ఉన్న వ్యక్తిలా ఆ తల్లి చేతులను తన చేతుల్లోకి తీసుకొని ఓదార్చారు.మీ కొడుకు స్థానంలో నేనుంటా ఈ కుటుంబానికి నేనే పెద్ద కొడుకుగా ఉండి కొండంత అండగా నిలుస్తా అని ఎమ్మెల్యే నాగరాజు నోటి నుంచి వచ్చిన ఆ ఒక్క మాట ఆ కుటుంబంలో కొత్త ఆశల ఊపిరి ఊదింది. సుదీర్ఘ కాలం పోలీస్ అధికారిగా అనేక కఠినమైన కేసులను ఛేదించిన అనుభవం నాగరాజు ది. ఓదార్పు ముగిసిన వెంటనే ఆయనలోని మాజీ ఐపీఎస్ అధికారి బయటకు వచ్చారు. అక్కడ ఉన్న పోలీస్ అధికారులను పిలిచి, కేసు విచారణ ఏ దశలో ఉంది? హత్యకు దారితీసిన పరిస్థితులేంటి? అని ఆరా తీశారు. నేరస్థులు ఎంతటి వారైనా సరే, చట్టం హస్తాల నుంచి తప్పించుకోలేరు. నిందితులు, అనుమానితులపై కఠినంగా వ్యవహరించి.. జీవితాంతం గుర్తుండిపోయేలా శిక్ష పడేలా స్వయంగా పర్యవేక్షిస్తా అని స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. బాధిత కుటుంబం సామాజికంగా, ఆర్థికంగా కుప్పకూలిపోకుండా నిలబెట్టేందుకు ఎమ్మెల్యే పలు సంక్షేమ నిర్ణయాలను ప్రకటించారు.

భాస్కర్ కుటుంబంలో అర్హత కలిగిన ఒకరికి తగిన ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు. తలదాచుకునేందుకు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. బిడ్డను కోల్పోయిన ఆ వయోవృద్ధురాలైన తల్లికి జీవనాధారంగా ప్రతి నెలా వృద్ధాప్య పింఛన్ అందిస్తామన్నారు. ఈ ఘటనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి భారీ ఎక్స్ గ్రేషియా వచ్చేలా శ్రమిస్తానని మాటిచ్చారు. ఒక వైపు చట్టపరంగా హంతకులకు శిక్ష పడుతుందనే నమ్మకం. మరోవైపు జీవితానికి కొండంత భరోసా లభించడంతో ఉప్పరపల్లి గ్రామంలో ఆ నిరుపేద కుటుంబం కన్నీటి నడుమ ధైర్యాన్ని తెచ్చుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తో పాటు వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, మండల అధ్యక్షుడు పోశాల వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్లు నరకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్

కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పీ ఎస్ సి ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా, సర్పంచ్ సీనపల్లి రాజు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# నేడు,రేపు బల్కంపేట ఎల్లమ్మకళ్యాణోత్సవం

### వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలిరానున్న భక్తులు -ట్రాఫిక్ డైవర్షన్ ప్రకటించిన పోలీసులు

**హైదరాబాద్,జూలై 20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆషాడం బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం, రథోత్సవం.. మంగళవారం, బుధవారం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా పోటెత్తనున్నారు. ఈ నేపథ్యంలో బల్కంపేట పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసి పోనుంది. దాంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను మరో మార్గంలో మళ్లిస్తామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ వెల్లడించారు. గ్రీన్‌ల్యాండ్స్, సత్యం థియేటర్ నుంచి బల్కంపేట, ఫతేనగర్ వైపు వెళ్లే వాహనాలు ఎస్ఆర్ నగర్ టి జంక్షన్, బీకే గూడ మీదుగా సనత్‌నగర్ వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. ఫతేనగర్ ఫ్లై ఓవర్ నుంచి బల్కంపేట వైపు వాహనాలకు అనుమతి



లేదని స్పష్టం చేశారు. కట్టమైసమ్మ గుడి, బేగంపేట వైపు మళ్లిస్తామని పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్స్ – ఫుడ్ వరల్డ్ నుంచి బల్కంపేట వైపు వాహనాలకు నో ఎంట్రీ అని చెప్పారు. బేగంపేట, కట్టమైసమ్మ ఆలయం నుంచి బల్కంపేట వైపు వచ్చే ట్రాఫిక్‌ను సత్యం థియేటర్, మైత్రీవనం వైపు మళ్లిస్తామని అన్నారు. ఎస్ఆర్ నగర్ టి జంక్షన్ నుంచి ఫతేనగర్ వరకు ఉన్న చిన్న సందులు అన్నీ మూసివేస్తామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఆర్ అండ్ బీ కార్యాలయం, జిహెచ్ఎంసి గ్రౌండ్, నేచర్ క్యూర్ హాస్పిటల్ వద్ద సౌకర్యం కల్పించామని వివరించారు. ఈ ప్రాంతం వైపు వచ్చే వారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని వాహనదారులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

**ఇందిరమ్మ పాలనలో బాలింతకు కూడా భరోసా లేదు**

**బాన్సువాడ ఘటనపై స్పందించని ప్రభుత్వం**

**నిమ్స్‌లో బాలింతను పరామర్శించిన హరీష్ రావు**

**హైదరాబాద్,జూలై 20(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స వికటించి, నిమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదుగురు బాలింతలు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నార హరీశ్‌రావు తెలిపారు. వీరిలో ముగ్గురు డయాలసిస్‌పై ఉన్నారని పేర్కొన్నారు. తెల్లరక్తకణాలు తగ్గాయి.. కిడ్నీ, లంగ్స్ ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నారని చెప్పారు. బాలింతల నుంచి



పసిగుడ్డులకు ఇన్‌ఫెక్షన్ సోకిందని తెలిపారు. బాలింతల నుంచి పాలు తాగడం వల్ల నీలోఫర్‌లో పసిగుడ్డులు చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలింతలు పూర్తిగా కోలుకోకుండా పసిగుడ్డులను ఎవరు చూసుకుంటారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరుగురికి 10వ తేదీన ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, నలుగురికి 11వ తేదీన సిజేరియన్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. థియేటర్ మెయింటెనెన్స్ సరిగ్గా లేక ఇన్‌ఫెక్షన్ సోకిందని బాధితులు అంటున్నారని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కూడా కారణమని అంటున్నారని అన్నారు. కాలం చెల్లిన మందులు వాడినందుకే ఈ పరిస్థితి వచ్చింటున్నారని తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. వైద్యారోగ్య అధికారులు కనీసం పరామర్శించిన పాపాన పోలేదని విమర్శించారు. ఘటన నుంచి గురించి పూర్తిస్థాయి విచారణకు ఆదేశించలేదని అన్నారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక పేషెంట్ నగలు అమ్మి, అప్పు తెచ్చి వైద్య చికిత్సలు చేయించామని కుటుంబీకులు చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కేసీఆర్ హయాంలో గర్భిణులకు న్యూట్రీషన్ కిట్, బాలింతలకు కేసీఆర్ కిట్‌లు ఇచ్చామని తెలిపారు. మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. అమ్మ ఒడి వాహనాల్లో బాలింతలను సురక్షితంగా ఇళ్లకు చేర్చామని చెప్పారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు గణనీయంగా తగ్గాయని అన్నారు.

# దేవాదాయ శాఖలో డిజిటలీకరణ

## మంత్రి కొండా సురేఖ వెల్లడి

**హైదరాబాద్,జూలై 20(జర్నలిస్ట్ వార్త):** దేవాదాయ శాఖ పరిధిలోని పరిపాలనను పూర్తిస్థాయిలో డిజిటలీకరణెళి ప్రభుత్వ లక్ష్యమని ఆ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ ధార్మిక సంస్థలు, దేవాలయాల చట్టం – 2025 డ్రాఫ్ట్‌పై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దేవాదాయ శాఖలో డిజిటల్ సంస్కరణలకు దిశానిర్దేశర చేశారు. ఎండోమెంట్ వ్యవస్థకు మరిన్ని మెరుగులు దిద్దాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. భక్తులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. దీనిపై అధికారుల



ప్రజెంటేషన్‌కు మంత్రి కీలక సూచనలు చేశారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు డ్రాఫ్ట్ రూల్స్‌పై సుదీర్ఘంగా సమీక్షించారు. ట్రస్ట్ బోర్డు పనితీరు పారదర్శకంగా ఉండేలా నియమావళి రూపొందించాలని సూచించారు. దేవస్థానాల పరిపాలనను మరింత బలోపేతం చేయాలని అధికారులకు వివరించారు. యాదగిరిగుట్ట – వేములవాడ దేవాలయాల్లోని సిబ్బంది పరస్పర బదిలీలపై మంత్రి సురేఖకు ఈ సందర్భంగా ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంతోపాటు వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండా సురేఖ వివరించారు.

# టీడీపీ రాష్ట్ర నాయకులతో నారపోగు ప్రసాద్ భేటీ

### ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు బాలకృష్ణను ఆహ్వానించాలని విజ్ఞప్తి



**వైరా, /జూలై 20 (జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఆహ్వానించేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర నాయకత్వాన్ని పార్టీ నాయకుడు నారపోగు ప్రసాద్ కోరారు.
సోమవారం వైరా నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డిని నారపోగు ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం బిల్లుపాడులో త్వరలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. ఆ కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణను ముఖ్య అతిథిగా హాజరయ్యేలా రాష్ట్ర నాయకత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తెలంగాణలో పార్టీ బలోపేతానికి మరింత కార్యాచరణ చేపట్టాలని నాయకులతో చర్చించారు.

# బ్లాక్‌మెయిల్‌కు పాల్పడితే ఉపేక్షించం

### ఇల్లందు ప్రజలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం,/ జూలై 20( జర్నలిస్ట్ వార్త):** చట్టాల పేరుతో ప్రజలను, అధికారులు, ప్రజాప్రతినిధులను బ్లాక్‌మెయిల్ చేస్తూ వేధింపులకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హెచ్చరించారు. సోమవారం బయ్యారంలోని కోదండరామ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఓల అవగాహన సమావేశం అనంతరం నిర్వహించిన సర్పంచుల ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు ఎన్నో ఏళ్లుగా కలిసి జీవిస్తున్నారని, ఇటీవల కొందరు ఆర్టీఐ, పీసా చట్టాల పేరుతో సమాచారాన్ని సేకరించి అధికారులను, కాంట్రాక్టర్లను, వ్యాపారులను బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించడం, సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. గిరిజనేతరులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ప్రజలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మండలంలో కొద్దిమంది చేస్తున్న చర్యలతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, మాజీ సొసైటీ చైర్మన్ మధూకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్‌లో 87 శాతం ఓటరు నమోదు పూర్తి

### బీఎల్‌వోలకు సహకరించాలి: తహసీల్దార్ బావ్‌సింగ్

**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో జూలై 20 (జర్నలిస్ట్ వార్త)**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని 17 గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కింద ఇప్పటివరకు 87 శాతం నమోదు ప్రక్రియ పూర్తయిందని తహసీల్దార్ బావ్‌సింగ్ సోమవారం తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల



మేరకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ప్రతి ఇంటికి బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) వెళ్లి ఓటరు వివరాలను నమోదు చేస్తున్నారని చెప్పారు. ప్రజలు బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. 18 ఏళ్లు పూర్తి చేసుకున్న యువతతో పాటు అర్హులైన వారందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వాములు కావాలని, ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తు నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని తహసీల్దార్ బావ్‌సింగ్ పిలుపునిచ్చారు.

# హమాలీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ఏఐటీయూసీ వినతి

**వరంగల్/జులై 20 (జర్నలిస్ట్ వార్త):** సివిల్ సప్లయిస్ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ స్టేట్ సివిల్ సప్లయిస్ హమాలీ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం




సమర్పించారు. గత 40 ఏళ్లుగా పనిచేస్తున్న తమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల పేరుతో బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే ప్రతి నెలా 5వ తేదీ నాటికే వేతనాలు జమ చేయాలని, లేనిపక్షంలో విధులకు దూరంగా ఉంటామని స్పష్టం చేశారు. వేతన సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ , నాయకులు దేవునబోయిన రాంబాబు, గుంపెల్లి మునీశ్వర్, జలగం భిక్షపతి, ముద్రబోయిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.